అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
శనివారం 01, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :21 | పేజీలు :05



## సత్యశారద (స్ఫూర్తి)మంత్రం

- జిల్లా పాలనాధికారి వినూత్న ఆలోచన..
- రాష్ట్రంలోనే తొలిసారి వరంగల్ జిల్లాలో అమలు
- విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం
- నిష్ణాతులతో ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రత్యేక శిక్షణ
- ప్రతి శనివారం పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమం

04

## ఎ9 దొరికిండు

- రాజలింగమూర్తి హత్య కేసులో పుల్ల నరేష్ అరెస్ట్
- మొత్తం 10 మందిలో ఇప్పటి వరకు 8 మందికి రిమాండ్
- పరారీలో మరో ఇద్దరు నిందితులు
- త్వరలోనే పట్టుకుంటామంటున్న పోలీసులు

04



పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద శనివారం వెహికల్ టు వెహికల్ చేంజ్ అవుతున్న పీడీఎస్ రైస్

# తగ్గేదేలే

05

## వెహికల్ టూ వెహికల్ పద్ధతిన రేషన్ షాపులకు పీడీఎస్ రైస్ సరఫరా

- స్టేజి– వన్ గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములకు పీడీఎస్ రైస్ రవాణా
- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ వెహికల్స్ నుంచి ఎంఎల్ఎస్ గోదాములోకి దిగుమతి నో
- ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఆ వెహికల్స్ నుంచి నేరుగా రేషన్ షాపులకు రైస్ తీసుకెళ్లే వెహికిల్స్‌లోకి చేంజ్
- తద్వారా తూకం వేయకుండానే రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ సరఫరా
- ఎంఎల్ఎస్ గోదాముల వద్ద జరుగుతున్న అక్రమ దందా ఇది
- ఒక్కో సన్న బియ్యం బస్తాకు రూ.100 చొప్పున డీలర్ల నుంచి కలెక్షన్!

పౌరసరఫరాల సంస్థలోని కొందరు అధికారులు తగ్గేదేలే అని రీతిలో వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. ప్రధానంగా మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాముల వద్ద కొందరు ఇన్చార్జీలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని తెలుస్తుంది. ఎంఎల్ఎస్ గోదాముల నుంచి తమకు నెల నెలా సరఫరా చేసే పీడీఎస్ రైస్ ను తూకం వేసి ఇవ్వాలని రేషన్ షాపుల డీలర్లు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటుండగా తమ విధానం మారదనే రీతిలో ఎంఎల్ఎస్ గోదాముల ఇన్చార్జిలు కొందరు నడుచుకుంటున్నట్లు కనబడుతుంది.

– అక్షరదర్బార్, పరకాల

# మీనాక్షి యాక్షన్ షురూ..

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

### ఉత్తర్వులు జారీచేసిన పీసీసీ క్రమశిక్షణా సంఘం

నిన్ననే తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు

02



- మరునాడే హస్తం పార్టీలో కీలక పరిణామం
- ఎమ్మెల్సీపై వేటుతో అసమ్మతి నేతలకు గట్టి హెచ్చరిక
- పలువురు మంత్రులు, ఎమ్మెల్యేల్లోనూ మొదలైన గుబులు
- రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే నిర్ణయమన్న పీసీసీ ఛీఫ్
- కాంగ్రెస్‌కు మంచి రోజులొచ్చాయంటూ పార్టీలో గుసగుసలు

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు. హంగూ, ఆర్భాటం లేకుండా సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయిన ఆమె ఒక్క రోజులోనే సైలెంట్‌గా తన పని మొదలుపెట్టారు. గాంధీభవన్‌లో నిన్న జరిగిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశానికి తొలిసారి హాజరైన ఆమె.. పార్టీ వ్యవహారాలపై సీరియస్‌గా దృష్టి సారించారు. ఈక్రమంలోనే ఇవాళ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ వేటు వేయడం పార్టీలో కలకలం రేపింది. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి


## ఇద్దరు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్
- మృతుల్లో మహిళా నక్సలైట్ !

ఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు.

02

## దారుణం..





- రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి
- ఎల్కతుర్తి మండలం కోతులనడుమలో విషాదం

02

## నమ్మించి కిడ్నీలు అమ్మించారు

- చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న బాధితుడు
- పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు
- మానుకోట జిల్లా కురవి మండలంలో కేటుగాళ్ల నయా దందా !
- ముఠా ఉచ్చులో మరి కొందరు అమాయకులు ?
- జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారిన ఘటన



### భూమి, నగదు ఆశచూపి నట్టేట ముంచారు

02

శనివారం
01.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# మీనాక్షి యాక్షన్

# ఘరూనా..

- కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీచేసిన పీసీసీ క్రమశిక్షణా సంఘం
- నిన్ననే తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు
- మరునాడే హస్తం పార్టీలో కీలక పరిణామం
- ఎమ్మెల్సీపై వేటుతో అసమ్మతి నేతలకు గట్టి హెచ్చరిక
- పలువురు మంత్రులు, ఎమ్మెల్యేల్లోనూ మొదలైన గుబులు
- రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే నిర్ణయమన్న పీసీసీ ఛీఫ్
- కాంగ్రెస్‌కు మంచి రోజులొచ్చాయంటూ పార్టీలో గుసగుసలు



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు. హంగూ, ఆర్భాటం లేకుండా సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయిన ఆమె ఒక్క రోజులోనే సైలెంట్‌గా తన పని మొదలుపెట్టారు. గాంధీభవన్‌లో నిన్న జరిగిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశానికి తొలిసారి హాజరైన ఆమె.. పార్టీ వ్యవహారాలపై సీరియస్‌గా దృష్టి సారించారు. నేతల మధ్య గ్యాప్ ఉన్నట్టు గుర్తించారు. సీనియర్, జూనియర్ తేడా లేకుండా పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో విభేదాలు, వివాదాలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఈక్రమంలోనే ఇవాళ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ వేటు వేయడం పార్టీలో కలకలం రేపింది. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు తీసుకున్న కొన్ని గంటల్లోనే మల్లన్నపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ నిబంధనలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకున్న మీనాక్షి నటరాజన్.. ఈ నిర్ణయంతో పార్టీ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించబోమని గట్టి సంకేతాలు పంపారనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో మొదలైంది. తెలంగాణ కాంగ్రెస్‌కు ఇక మంచి రోజులు వచ్చాయనే టాక్ కూడా వినిపిస్తోంది.

## అభ్యంతరకర వ్యాఖ్యలతోనే..

కుల గణనను నివేదికను కాల్చడంతోపాటు పలు వర్గాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)పై కాంగ్రెస్ నాయకత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాల్సిందిగా గత నెల 6న కాంగ్రెస్ క్రమశిక్షణ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని షోకాజ్ నోటీసుల్లో గుర్తు చేసింది. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం, అలాగే పలు వర్గాలపై అసభ్యకరమైన విధంగా వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలను పార్టీ తప్పుగా ప్రస్తావించింది. తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణా కమిటీ కోరింది. అయితే పార్టీ షోకాజ్ నోటీసులకు తీన్మార్ మల్లన్న ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో.. కాంగ్రెస్ పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు : పీసీసీ చీఫ్

మల్లన్న సస్పెన్షన్ ఎపిసోడ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. ఎంతటి నాయకులైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ ముందు కులమతాల ప్రస్తావన ఉండదన్నారు. మల్లన్నకు పార్టీ అన్ని విధాలుగా సహకరించిందని తెలిపారు. అయినా ఆయన పార్టీ లైన్ దాటారన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీనే నిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీకి, ప్రభుత్వానికి నష్టం చేకూరేలా మల్లన్న ప్రవర్తిస్తుండటంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని క్లారిటీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యహరించే వారికి ఇది ఒక హెచ్చరిక అని చెప్పారు. నాయకులు, కార్యకర్తలకు జాగ్రత్తగా ఉండాలని ఆయన వార్నింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో ఎవరైనా పార్టీ లైన్ క్రాస్ చేస్తే కఠిన చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# నమ్మించి.. కిడ్నీలు అమ్మించారు

- భూమి, నగదు ఆశచూపి నట్టేట ముంచారు
- చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న బాధితుడు
- పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు
- మానుకోట జిల్లా కురవి మండలంలో కేటుగాళ్ల నయా దందా !
- ముఠా ఉచ్చులో మరి కొందరు అమాయకులు ?
- జిల్లాలో సంచలనంగా మారిన ఘటన



అక్షరదర్బార్, మహబూబాబాద్: కుటుంబ సభ్యులకు తెలియకుండా మాయమాటలు చెప్పి డబ్బు, భూమి వస్తుందని నమ్మించి ఓ వ్యక్తి కిడ్నీ అమ్మించారు కొందరు వ్యక్తులు. ఆ తర్వాత నగదు చేతుల పడ్డాక ఆ అమాయకుడి ఆరోగ్యం గురించి పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న బాధితుడిని ఆస్పత్రిలో చేర్పించాక అసలు విషయం వెలుగుచూసింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుంది. బాధిత కుటుంబ సభ్యులు కురవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన మానుకోట జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయమైంది.

## అసలేం జరిగింది..

వివరాల్లోకి వెళ్తే.. బాధితుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు తండాకు చెందిన ధరావత్ చిట్టిబాబు అనే వ్యక్తి ని కొందరు ముఠాగా ఏర్పడి కిడ్నీ విక్రయిస్తే 2 ఎకరాల వ్యవసాయ భూమి, 2 గుంటల స్థలం ఇవ్వడమేగాక ఇల్లు కట్టించి ఇస్తామని ఆశచూపారు. కిడ్నీ అమ్మిన తర్వాత మెరుగైన వైద్యం అందిస్తామని నమ్మించడంతో చిట్టిబాబు అంగీకారంతో ఆయన కిడ్నీ అమ్మించారు. ఆ తర్వాత డబ్బులు చేతుల పడ్డాక ఆ అమాయకుడి ఆరోగ్యం గురించి పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో చిట్టిబాబు తీవ్ర అస్వస్థతకు గురికాగా మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు కుటుంబ సభ్యులు. పరిస్థితి విషమించి.. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడున్నాడు. ఈక్రమంలోనే కిడ్నీ అమ్మిన విషయం తమకు తెలియదని, కిడ్నీ అమ్మిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కురవి పోలీస్ స్టేషన్‌లో చిట్టిబాబు కూతురు అల్లుడు ఫిర్యాదు చేశారు. కురవి మండలంలోని పలు తండాలకు చెందిన కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జిల్లాలో మరికొందరి కిడ్నీలు కూడా అమ్మేశాంటూ ఆరోపణలు చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకు మృతి

## ఎల్కతుర్తి మండలం కోతులనడుమలో విషాదం



అక్షరదర్బార్, వరంగల్: సైకిల్‌ను క్రేన్ లారీ ఢీకొట్టిన ప్రమాదంలో తండ్రి, కొడుకు అక్కడికక్కడే చనిపోయారు. ఈ దారుణ ఘటన హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో జరిగింది. మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన వికాస్ (30) వికలాంగుడు. తండ్రి తంగేడు రాజేశ్వరరావు (60)తో కలిసి సైకిల్‌పై స్వగ్రామం నుంచి వల్బాపూర్‌కు వెళ్తున్నారు. ఈక్రమంలో కోతులనడుమ శివారుకు రాగానే వెనుక నుంచి వచ్చిన క్రేన్ లారీ సైకిల్ పైకి దూసుకెళ్లింది. దీంతో తండ్రీకొడుకు ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పాట్ లోనే మృతి చెందారు. ఈ ఘటనతో స్వగ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ఇద్దరు మావోయిస్టుల మృతి

* ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్
* మృతుల్లో మహిళా నక్సలైట్ !

అక్షరదర్బార్, కొత్తగూడెం: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు సమాచారం అందడంతో కోబ్రా, డీఆర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈక్రమంలో తారసపడ్డ మావోయిస్టులు భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి.

## ముమ్మరంగా గాలింపు

మావోయిస్టుల కాల్పులతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్లు సమాచారం. భద్రత దళాలు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు చేపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.



# అందరూ ధర్మమార్గంలో నడవాలి

-కల్కి భగవాన్ మహారాజు

అక్షర దర్బార్ రంగారెడ్డి: ఢిల్లీలో బంజారా నేషనల్ లెవెల్ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రంగారెడ్డి జిల్లా అమంగల్ మండల కి చెందిన కల్కి భగవాన్ మహారాజ్ ను ఢిల్లీలో స్పీకర్ హోమ్ బిర్లా రాజస్థాన్, అమృత పడ్నవిష్ ఘన స్వాగతం పలికారు. ఢిల్లీలో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో కల్కి భగవాన్ మహారాజ్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ధర్మ మార్గంలో నడవాలని పితోపదేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎక్స్ ఎంపీ ఉమేష్ జా దవ్, నేషనల్ ఆల్ ఇండియా బంజారా సంఘం శంకర్ పవర్, డాక్టర్ అవినాష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

దుగ్గొండి ఎంపీడీవో లెక్కల అరుంధతి

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని చిన్ననాటి నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని దుగ్గొండి మండల అభివృద్ధి అధికారిని లెక్కల అరుంధతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సుమంత్ రెడ్డి మృతి

- ఇటీవల అతడి హత్యకు సుపారీ ఇచ్చిన భార్య ఫ్లోరా..
- దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూత
- హత్య కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్ట్
- రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఘటన



అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో సంచలనం సృష్టించిన యువ వైద్యుడిపై దాడి ఘటన విషాదాంతమైంది. డాక్టర్ సుమంత్ రెడ్డి ఎంజీఎంలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి కన్నుమూశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడు సామ్యూల్‌తో కలిసి సుమంత్ భార్య ఫ్లోరా ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 20న భట్టుపల్లి సమీపంలో దుండగుల దాడిలో తీవ్ర గాయాలైన డాక్టర్ సుమంత్ 8 రోజులు మృత్యువుతో పోరాడి ఓడాడు. ఈమేరకు శనివారం కాజీపేటలో కుటుంబసభ్యులు సుమంత్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా డాక్టర్ సుమంత్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో నిందితులైన భార్య ఫ్లోరా, ఆమె ప్రియుడు సామ్యూల్, ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను మిల్స్‌కాలనీ పోలీసులు రెండు రోజుల కింద అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే.

## ముగ్గురు నిందితుల అరెస్ట్

వరంగల్‌లో యువ వైద్యుడు డాక్టర్ సుమంత్‌రెడ్డిపై హత్యాయత్నం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కట్టుకున్న భార్యే మరో వ్యక్తితో వివాహేతర సంబంధం నడుపుతూ సుమంత్ రెడ్డి మర్డర్ కోసం ప్లాన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 20వ తేదీ రాత్రి యువ వైద్యుడు గాదె సుమంత్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు వైద్యుడు కారును రోడ్డుపై ఆపి ఆయనపై రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన వైద్యుడిని దవాఖానకు తరలించారు. కాగా కోడలిపై అనుమానంతో డాక్టర్ సుమంత్‌రెడ్డి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా పోలీసులు తమదైన శైలిలో విచారించగా డాక్టర్ భార్యే ప్రధాన నిందితురాలని తేలింది. దీంతో రెండు రోజుల కింద సుమంత్ రెడ్డి భార్య ఫ్లోరా మరియాతోపాటు ఆమె ప్రియుడు సామ్యూల్, ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే.

# సైన్స్ సెంటర్ సందర్శనకు 'మోడల్' విద్యార్థులు

అక్షర దర్బార్, మల్హర్ : మలహర్రావ్ మండల ఎడ్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం సైన్స్, విజ్ఞాన కేంద్రాల ప్రదర్శనలో భాగంగా హనుమకొండలోని నెహ్రూ జువాలజికల్ పార్క్, సైన్స్ ప్రదర్శనశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ పూర్ణచందర్ మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల్లో సృజనాత్మకత భావజాలం పెంపొందించడంలో కృషి చేస్తాయని అన్నారు.




జూ పార్క్ సందర్శనలో విద్యార్థులు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో భూతాల వీరన్న మృతి చెందారు. ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ.. గ్రామంలో సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని వివిధ కారణాలతో సంఘంలోని సభ్యులు మరణించినట్లయితే వారి కుటుంబానికి సంఘం నుంచి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుండెకారి రాజేందర్ గుజ్జుల రవీందర్ జీ, మారుజోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం నాయకులు

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

- రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు
- ఎయిర్ పోర్టు ఏర్పాటుకు సహకరించినందుకు ధన్యవాదాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక చొరవచూపి నిధులు మంజూరుచేయడమేగాక, కేంద్రం నుంచి అనుమతులు తీసుకొచ్చిన నేపథ్యంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మురళీనాయక్, టీపీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య తదితరులున్నారు.

# ఎయిర్ పోర్టుకు మహర్దశ



అక్షర దర్బార్,మరిపెడ : సీఎం రేవంత్ రెడ్డి పాలనలో వరంగల్ ప్రజలు ఏళ్ళ తరబడి చూస్తున్న మమునూర్ ఎయిర్ పోర్టుకు మహర్దశ పట్టిందని కాంగ్రెస్ నాయకుడు దేవరశెట్టి లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి పలుమార్లు డిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మమునూరు ఎయిర్ పోర్ట్ కు రూ.800కోట్ల తో విమానాశ్రయం ఏర్పాటు కానుందన్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా తో పాటు జిల్లా సరిహద్దులోని జిల్లా వాసులకు సైతం విమాన సేవలు అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు.

# విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యం

- ఐఎంఏ నర్సంపేట అధ్యక్షుడు డాక్టర్ వీఎం జేయుడు

అక్షర దర్బార్, నర్సంపేట : వినయం క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థుల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నర్సంపేట అధ్యక్షుడు డాక్టర్ వీఎం జేయుడు అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డీజే స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ఐఎంఈ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎం.జేయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకుడు ఉపాధ్యాయుడని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీజే స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




బహుమతి అందజేస్తున్న డాక్టర్ వీఎం జేయుడు



స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## డీఈవో డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి

అక్షర దర్బార్, మహబూబాబాద్: పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సముదాయము మావేశ మందిరం నందు ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణ కొరకు చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలకు బాలురు 418, బాలికలు40005 మొత్తం విద్యార్థులు 8194 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. 46 సెంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో అలసత్వం వహించరాదని పరీక్షలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించబడుతుందని తెలిపారు.






# విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దు

## దుగ్గొండి ఎంఈవో వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్,దుగ్గొండి: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుతే పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయగలుగుతారని మండల విద్యాధికారి సంద్రగిరి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాచినపల్లి ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవశాస్త్రం ఉపాధ్యాయని సుమలత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ జీవనైపుణ్యాలను వివరించారు . జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫిక్షన్ కథల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనివాస్ ,గీత, సుధీర్ కుమార్ మాధవరావు కమల ,ప్రదీప్ పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న సోదా రామకృష్ణ

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సోద..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపూర్ 8వ వార్డులో నేరెళ్ల బుచ్చయ్య రిటైర్డ్ అటెండర్ (ఎంపిడిఓ ఆఫీస్) శుక్రవారం అనారోగ్యంతో మరణించగా శనివారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల రమేష్, మాజీ సర్పంచ్ బుర్ర రాజమౌళి, నాయకులు మునుకుంట్ల రాజు, ఫైండ్ల రమేష్, ముప్పు గణేష్, గునిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోని గ్రామాల అభివృద్ధి

## నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ గౌడ్

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో నడికూడ మండలంలోని పులిగిల్ల, రాయపర్తి గ్రామలలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళ రమేష్ , మారెం దేవేందర్ రెడ్డి . అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు తీరును,బీసీ కులగణన, ఏస్సీ వర్గీకరణ అమలు తీరును,ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి ప్రజలలోకి తీసుకువెళ్లి వివరించడం జరిగింది. కార్యక్రమంలో . పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,



మాట్లాడుతున్న దేవేందర్ గౌడ్

నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, పాడి కల్పన దేవి, పెద్దబోయిన రవీందర్, ఈర్ల చిన్ని, భాస్కర రావు, గోల్కొండ సదానందం, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య

అక్షర దర్బార్ ఆత్మకూర్: ఏ, బీ, సీ, డి, వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా నాయకులు అర్షం స్వామి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు..అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కక్కేర్ల రాధిక రాజు, మాజీ ఎంపిటిసి సభ్యుడు అర్షం వరుణ్ గాంధీ , ఎమ్మార్పీ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్, ఉపాధ్యక్షుడు మాదాసి పైడి, మండల మాజీ అధ్యక్షుడు మంద రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ9 దొరికిండు

- రాజలింగమూర్తి హత్య కేసులో పుల్ల నరేష్ అరెస్ట్
- మొత్తం 10 మందిలో ఇప్పటి వరకు 8 మందికి రిమాండ్
- పరారీలో మరో ఇద్దరు నిందితులు
- త్వరలోనే పట్టుకుంటామంటున్న పోలీసులు

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యకు సంబంధించి పోలీసులు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. రాజలింగమూర్తి హత్య కేసులో నిందితుడు (A9) పుల్ల నరేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపారు. గత నెల 19న జిల్లా కేంద్రంలో నాగవెల్లి రాజలింగమూర్తి హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో మొత్తం 10 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గత నెల 23న ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ మరో నిందితుడు పుల్ల నరేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఇద్దరు నిందితులను అతి త్వరలో పట్టుకొని రిమాండ్‌కి తరలిస్తామని భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ పేర్కొన్నారు. రాజలింగమూర్తి హత్యకు భూవివాదమే కారణమని పోలీసులు పేర్కొన్న విషయం తెలిసిందే.



# పట్టపగలే అక్రమంగా ఇసుక తరలింపు

## పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్, భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండలంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా సాగుతోంది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జన ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలను సైతం పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నీళ్లు లేవు.. బోనస్ లేదు.. రైతు భరోసా లేదు

- ఎండిపోయిన పొలంలో పశువులను మేపిన రైతు
- కాలువలున్నా నీళ్లు రావడం లేదంటూ ఆగ్రహం

అక్షర దర్బార్,రేగొండ: నీళ్లు, రైతు భరోసా, బోనస్ ఇవ్వకపోవడమే కాంగ్రెస్ తెచ్చిన గొప్ప మార్పు అని మండల కేంద్రానికి చెందిన బిళ్ళ కనికిరెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. నీళ్లు లేక ఎండిపోతున్న వరి పంటలో కనికిరెడ్డి అనే రైతు ఎడ్లను మేపి శనివారం నిరసన వ్యక్తం చేశాడు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పేరుకే కాలువలు మరమ్మత్తు చేశారని నిల్లివ్వడంలో శ్రద్ధ చూపట్లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకున్న రెండు ఎకరాల పొలం కాలువల్లో నీళ్లు ఇవ్వకపోవడంతో ఎండి పోతుందని అన్నారు. బావి పూడిక తీయడానికి 70వేల రూపాయలు ఖర్చు పెట్టినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులను పట్టించుకోవట్లేదని రైతులకు ఆత్మహత్య నే శరణ్యం అని అన్నారు.అటు బోనస్ లేదు ఇటు రైతు బందు లేదు ఇగ రైతులు మిమ్మల్ని అడుక్కోవాల అని ప్రశ్నించారు.మార్పు మార్పు అంటే ఓటేసిన పాపానికి రైతులను అదుకోకుండ మెడకు ఉరి తాడు చుడుతున్నారని ఆవేదన వ్యక్తం



వరిపొలంలో పశువులను మేపుతున్న రైతు

చేశారు.వానాకాలం బోనస్ ఇప్పటి వరకు ఇవ్వలేదు యాశంగి బోనస్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా నీళ్లు ఇవ్వకపోతే రైతు పంటలకు నిప్పు పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు.

# నిర్లక్ష్యం వద్దు

- చైన్ స్నాచింగ్ కేసులు త్వరగా ఛేదించాలి
- బాధితులకు న్యాయం చేయండి
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. పెండింగ్‌లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్తులను పట్టుకోవాలన్నారు. బెయిల్ పై బయటకి వచ్చి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజరు పర్చాలని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని అన్నారు. త్వరలో టెన్త్, ఇంటర్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు. ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు.



మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా



# తగ్గేదేలే!

పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద వెహికల్ టు వెహికల్ చేంజ్ అవుతున్న పీడీఎస్ రైస్

- వెహికల్ టూ వెహికల్ పద్ధతిన రేషన్ షాపులకు పీడీఎస్ రైస్ సరఫరా
- స్టేజి- వన్ గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములకు పీడీఎస్ రైస్ రవాణా
- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ వెహికల్స్ నుంచి ఎంఎల్ఎస్ గోదాములోకి దిగుమతి నో
- ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఆ వెహికల్స్ నుంచి నేరుగా రేషన్ షాపులకు రైస్ తీసుకెళ్లే వెహికిల్స్ లోకి చేంజ్
- తద్వారా తూకం వేయకుండానే రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ సరఫరా
- ఎంఎల్ఎస్ గోదాముల వద్ద జరుగుతున్న అక్రమ దందా ఇది
- ఒక్కో సన్న బియ్యం బస్తాకు రూ.100 చొప్పున డీలర్ల నుంచి కలెక్షన్!

అక్షరదర్బార్, పరకాల : పౌరసరఫరాల సంస్థలోని కొందరు అధికారులు తగ్గేదేలే అని రీతిలో వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. ప్రధానంగా మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాముల వద్ద కొందరు ఇన్చార్జీలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని తెలుస్తుంది. ఎంఎల్ఎస్ గోదాముల నుంచి తమకు నెల నెలా సరఫరా చేసే పీడీఎస్ రైస్ ను తూకం వేసి ఇవ్వాలని రేషన్ షాపుల డీలర్లు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటుండగా తమ విధానం మారదనే రీతిలో ఎంఎల్ఎస్ గోదాముల ఇన్చార్జిలు కొందరు నడుచుకుంటున్నట్లు కనబడుతుంది.

## - దింపరు... తూకం వేయరు

రేషన్ షాపులకు నెలనెలా సరఫరా చేయాల్సిన పీడీఎస్ రైస్ ను ప్రభుత్వం ప్రతినెల పౌరసరఫరాల సంస్థలోని స్టేజి– వన్ కు చెందిన గోదాముల నుంచి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల ద్వారా ఎంఎల్ఎస్ గోదాములకు తరలిస్తుంది. నిబంధనల ప్రకారం ఇలా స్టేజి– వన్ గోదాముల నుంచి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్స్ వెహికల్స్ ద్వారా వచ్చే పీడీఎస్ రైస్ ను దింపి ఎంఎల్ఎస్ పాయింట్స్ గోదాములో వేసిన తర్వాత తూకం అనంతరం రేషన్ షాపుల డీలర్లకు బియ్యాన్ని స్టేజ్– టు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల వెహికిల్స్ ద్వారా సరఫరా చేయాల్సి ఉంది. అయితే స్టేజి– వన్ గోదాముల నుంచి ఎంఎల్ఎస్ గోదాముల వద్దకు బియ్యాన్ని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న కాంట్రాక్టర్ల లారీల్లో నుంచి ఎంఎల్ఎస్ గోదాముల వద్ద దింపకుండానే నేరుగా రేషన్ షాపులకు బియ్యాన్ని ట్రాన్స్ పోర్ట్ చేసే స్టేజ్– టు కాంట్రాక్టర్ల వాహనాల్లోకి మార్చుతున్నారు. ఈ క్రమంలో స్టేజ్ వన్ గోదాం నుంచి వచ్చిన రేషన్ బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాముల్లో దింపటం, తర్వాత తూకం వేయటం గానీ జరగటం లేదు. డీలర్లు వ్యతిరేకిస్తున్నప్పటికీ గోదాముల ఇంచార్జీలు కొందరు వినిపించుకోవడం లేదు. పలు ఎంఎల్ఎస్ పాయింట్స్ గోదాముల వద్ద ఇదే కొనసాగుతుంది. శనివారం హనుమకొండ జిల్లా పరకాలలోని ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఇదే జరిగింది. స్టేజి– వన్ గోదాము నుంచి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ లారీల ద్వారా ఈ ఎంఎల్ఎస్ గోదాముకు వచ్చిన పీడీఎస్ రైసును ఎంఎల్ఎస్ గోదాములో దింపకుండానే రేషన్ షాపులకు రైస్ ను రవాణా చేసే స్టేజి –2 ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల వాహనాల్లోకి మార్చేశారు. డీలర్లు కొంతమంది అభ్యంతరం చెప్పినప్పటికీ ఈ గోదాము ఇంచార్జి, సిబ్బంది పట్టించుకోలేదని తెలిసింది. ప్రతి నెల పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని మిగుల్చుకోవడానికే ఇలా తూకం వేయకుండా తమకు బియ్యం సరఫరా చేస్తున్నారని డీలర్లు ఆరోపిస్తున్నారు. అంతేకాదు సన్న బియ్యంతో కూడిన బస్తాలను డీలర్లకు అందజేసి ఒక్కో బస్తాకు రూ.100 చొప్పున ఇక్కడ వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

# మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి పూజలు



అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి దంపతులు శనివారం నాడు ప్రత్యేక పూజలు చేశారు.  ఎంతో చరిత్ర కలిగిన శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి తమ ఇలవేల్పుగా కొలుస్తూ వస్తున్నామని తెలిపారు.ఈ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో కోటి రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ప్రధాన అర్చకులు శ్రవణ్ మాట్లాడుతూ...ప్రతి ఏటా ఈ ఆలయంలో ఉగాది పర్వదినానికి ముందు మూడు వారాలు జాతర జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకుంటారని తెలిపారు. ఆలయ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని నాయకులు చొరవ తీసుకొని కాపాడాలని ఆయన కోరారు.

# భరత్ చందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

## ఎమ్మెల్యే మురళీ నాయక్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని, నాయకులను, కార్యకర్తలను కాపాడుతూ వస్తున్న డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డికి ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పీసీసీ చీఫ్ మహేష్  కుమార్ గౌడ్ ను హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ లో ఎంతో మంది నాయకులు పార్టీ మారినా తాను మాత్రం పార్టీని వదలకుండా ఉన్నారని, మహబూబాబాద్ లో పార్టీ గెలుపునకు కారణం తనేనని , భరత్ చందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.



# ఔట్ సోర్సింగ్ వర్సెస్ ప్రభుత్వ ఉద్యోగులు

## మధ్యలో నలిగిపోతున్న మున్సిపల్ కార్మికులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీలో రోజురోజుకు పాలన వ్యవస్థ గాడి తప్పుతుంది. పరకాల మున్సిపాలిటీలో నిత్యం సమస్యలతో సతమతమవుచుండగా కొత్తగా పరకాల మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరిపై ఒకరు నిందలు వేస్తూ పెత్తనం కోసం ఆరాట పడుతున్నారని మున్సిపాలిటీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాళ్ల ఆధిపత్య పోరులో తమకు జీతాలు ఇవ్వడం లేదని మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో నిత్యవసర సరుకులు కూడా కొనుక్కోలేని దారుణమైన పరిస్థితిలో ఉన్నామని ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి..



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిలువేరు ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు ఎండి రబ్బాని, బుస మొగిలి, మంద రవి, వెల్దండ రాజు, వక్కేలి కుమార్, కోకిల రమేష్ మాదిగ, అల్లూరి బాబు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915